రాగిజావ ప్యాకెట్లు అందజేత

బేల, నవంబర్ 2: బేలలోని ఎంఆర్సీ కార్యాలయంలో ఎంఈవో కోల నర్సింహులు శనివారం పలు పాఠశాల చెందిన ఉపాధ్యాయులకు రాగిజావ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైక్‌సెట్ అందజేత

తలమడుగు, నవంబర్ 2: దేవాపూర్ గ్రామంలోని మహంకాళి ఆలయానికి సామాజిక కార్యకర్తలు ముడుపు ప్రేమేందర్ రెడ్డి, ముడుపు మౌనిశ్ రెడ్డి రూ.20 వేల విలువ గల మైక్ సెట్‌ను శనివారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి శివాజీ, గ్రామస్తులు, మాజీ సర్పంచ్ అబ్దుల్, సంతోష్, దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య

కుబీర్, నవంబర్ 2: న్యూ సాంవ్లి గ్రామానికి చెందిన కొత్తిమీర భారతబాయి(32) శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. భారతబాయిని భర్త దయానంద్‌తో పాటు మరిది కీర్తి రతన్ రోజు వేధింపులకు పాల్పడడంతోనే ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తానూర్, నవంబర్ : బోల్సా గ్రామానికి చెందిన గాడేకర్ నాగోరావ్ (50) శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రమేశ్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం..నాగోరావ్ కొద్ది రోజులుగా మద్యానికి అలవాటు పడ్డాడు. మద్యం తాగవద్దని భార్య వందన మందలించింది. గురువారం ఉదయం భార్య వందన దీపావళి పండుగకు తల్లిగారి ఊరైన కుబీర్ మండలం బెల్గాం గ్రామానికి వెళ్లింది. నాగోరావ్ మనస్థాపం చెంది శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. శనివారం భార్య వందన నాగోరావ్‌కు ఫోన్ చేసిన లేపకపోవడంతో పక్క ఇంటి బంధువులకు ఫోన్ చేసి చుడాలని చెప్పడంతో వారు చూసే సరికి నాగోరావ్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. పోలీసు లకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి వారు చేరుకుని మృ దేహాన్ని పరిశీలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ తెలిపారు.

తానూర్ పోలీస్ స్టేషన్ సందర్శన

కుబీర్, నవంబర్ 2 : తానూర్‌లోని పోలీస్ స్టేషన్‌ను శనివారం భైంసా ఏఎస్పీ అవినాశ్ కుమార్ సందర్శించారు. ఆయన ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించి ఆవరణలో మొక్కలు నాటారు. పలు రికార్డు లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ముథోల్ సీఐ మల్లేశ్, ఎస్ఐ ఉన్నారు.

PUBLIC NOTICE
General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Branch: Bhainsa had agreed to accord Loan to Bhosle Pothaji S/o Bhojaram, Age 31 yrs, Occ: Business, R/o. 2-21/2, Chintalbori (V) Bhainsa (M), Nirmal (Dist) by mortgage of the schedule referred property of Bhosle Anusaya W/o Bhosle Pothaji. The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within 7 days of this notice. The objections raised after wards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice
SCHEDULE OF THE PROPERTY
All that the Open Plot No.67 in Sy No.219/1/3 total admeasuring 1200.00 Sq,.fts equals to 133.33 Sq.yds is equals to 111.47 Sq.Mtrs situated at Nearest H.No.4-3-1b/434/2A, Bhainsa Town and Mandal, Nirmal District, within the limits of Municipality Bhainsa, under the jurisdiction of Registration Sub Dist:Bhainsa, Registration District Adilabad.
Boundary as: East : Plot No.53, West : 30' Wide road, North : Plot No.66, South: 30' Wide road
Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad, Cell:9848094409

పౌష్టికాహారం అందించాలి

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 2 : అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సిరికొండ తహసీల్దార్ తుకారాం అన్నారు. శనివారం వాయిపేట్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులు, వంట సామగ్రిని పరిశీలించారు. పిల్లలకు ప్రాథమిక విద్య అందించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ విలాస్, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.

బోథ్: పూజలు చేస్తున్న ఆదివాసులు

ముగిసిన దండారీ ఉత్సవాలు

బోథ్/ఎదులాపురం/ఇచ్చోడ, నవంబర్ 2: : ఆదివాసీ గ్రామాల్లో దండారీ ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. బోథ్ మండలం పార్డి(కే), అందూర్, మందబొగూడ గ్రామాల్లో గ్రామ పటేల్ ఇండ్లలో కొలబొడి పూజలు నిర్వహించారు. గుస్సాడీ టోపి, కర్ర, వెట్టె, కోడల్, తుడుంలకు మహిళలు మంగళహారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుస్సాడీ వేషధారులకు సమీప వాగుల్లో స్నానాలు చేయించడంతో దండారీ ఉత్సవాలు ముగిశాయి. ఆదిలాబాద్ గ్రామీణ మండలం పందిరిలోది గ్రామంలో రేల పాట పాడుతూ సంప్రదాయ దుస్తులు ధరించి గుస్సాడీలకు మహిళలు హారతి ఇచ్చారు. సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో సామాజిక కార్యకర్త మధుకర్ గుస్సాడీలను సన్మానించారు.

జోగు రామన్న కృషితోనే నూతన మండలాలు

ఎదులాపురం, నవంబర్ 2 : భోరజ్, సాత్నాల మండలాలుగా ఏర్పాటు కావడం వెనక మాజీ మంత్రి జోగు రామన్న కృషి ఎంతగానో ఉందని, నియోజకవర్గ అభివృద్ధికి ఆయన హయాంలో అనేక బృహత్తర కార్యక్రమాలు అమలు చేశారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రోకండ్ల రమేశ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో ప్రారంభంకానున్న ఇంటింటి సర్వేలో భాగంగా రెండు మండలాలకు వేర్వేరుగా కోడ్‌లను కేటాయించారని తెలిపారు. వేగవంతమైన పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషిలో భాగంగానే నూతన మండలాల ఏర్పాటుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవ చూపారని, అందుకు మాజీమంత్రి జోగు రామన్న కృషి ఎంతో ఉందన్నారు. నూతన ప్రభుత్వం ఆయా మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసి పాలన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జోగు రామన్న హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించిన ఆయన ప్రస్తుత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధిని విస్మరిస్తోందని ఆక్షేపించారు. చనాక కొరటా ప్రాజెక్టుతో పాటు 40 కోట్ల ఐటీ టవర్, పట్టణ సుందరీకరణతో పాటు గ్రామ రవాణా సౌకర్యం కల్పించడంలో జోగు రామన్నతో సాధ్యమైందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సావాపురే విజయ్‌కుమార్, ఊశన్న, పురుషోత్తం యాదవ్, ప్రభాకర్, బట్టు సతీశ్, ఎంపీటీసీలు దేవన్న, మహేందర్, రోహిదాస్, చరణ్‌సింగ్, సంతోష్, రమేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రోకండ్ల రమేశ్

ఏజెన్సీ నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలి

ఉట్నూర్, నవంబర్ 2: ఏజెన్సీ ప్రాంతం నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లను తయారు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో డివిజన్ ప్రైవేట్ పాఠశాలల(ట్రస్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేను, ఎంఈవోలను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవోలు ఆశన్న, మనోహర్, అనిత, మనోకుమార్, ట్రస్మా జిల్లా నాయకులు పవన్‌రావ్, ఆదినాథ్, దేవేందర్ పట్కర్ ఉట్నూర్ డివిజన్ నాయకులు నాగన్న, రాజగోపాల్, కిషన్, షబ్బీర్, గోపాల్‌సింగ్, రాయిస్, సత్యనారాయణ, రాజేశ్వర్, రాము, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్: జ్యోతి వెలిగిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

పేదల సంక్షేమానికి పెద్దపీట

దస్తురాబాద్,నవంబర్2 : పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. అలాగే మండలంలోని మున్యాలగొండు గూడెంలో ఆదివాసీలకు రూ.15 వేల చొప్పున దండారీ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని రేవోజిపేట, బుట్టాపూర్ గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో రమేశ్ రెడ్డి, ఆర్ఐ గంగన్న, ఏపీఎం గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ శైలజరమేశ్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు, మండలాధ్యక్షులు మల్లేశ్, నరేశ్ పాల్గొన్నారు.

దస్తురాబాద్(కడెం),నవంబర్ 2 : కడెంలోని రైతు వేదికలో 37 మంది లబ్ధిదారులకు రూ 8,22,000 విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. అనంతరం లింగాపూర్ గ్రామంలోని పీపీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోల కేంద్రాన్ని ప్రారంభించారు. నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఖానాపూర్ రూరల్, నవంబర్ 2: పాత ఏల్లాపూర్‌లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. మస్కాపూర్, బీర్నంది, రంగపేట్, మస్కాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజూరా సత్యం, పీపీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్, దయానంద్, తోట సత్యం, రమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి

ఎదులాపురం, నవంబర్ 2: రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే విధంగా అందరూ సహాయ సహకారాలు అందించాలని తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్‌లోని కలెక్టరేట్‌లో శనివారం సహకార సంఘాల చైర్మన్లు, సీఈవోలు, వ్యవసాయ అధికారులు, ఆగ్రో ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలపై చర్చించారు. నాణ్యమైన విత్తనాల సరఫరా కోసం అందించాల్సిన సహకారంపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డీసీసీబీ అధ్యక్షుడు భోజారెడ్డి, డీసీఓ మోహన్, బ్యాంకు ఏడీసీసీబీ సీఈవో శ్రీధర్ రెడ్డి, ఏడీవో శ్రీధర్, స్వామి, పీఏసీఎస్ అధ్యక్షుడు సహకార శాఖ అసిస్టెంట్ రిజిష్టర్ నవీనకళ, డీటీ ఆత్మారం పాల్గొన్నారు.

ఏక్ పోలీస్ వ్యవస్థను అమలు చేయాలి

ఎదులాపురం, నవంబర్ 2 : రాష్ట్రంలో ఏక్ పోలీస్ వ్యవస్థను అమలు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేశ్ డిమాండ్ చేశారు. శనివారం మావల మండలం కుమ్రం భీం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బెటాలియన్స్‌లో ఉన్న వివిధ స్థాయిల్లో పోలీస్ సిబ్బంది, అధికారులు తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న పోరాటాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మానవత దృక్పథంతో స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రేణుక, ఉపాధ్యక్షురాలు ఇందిర, ఆదిలాబాద్ డివిజన్ కమిటీ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, ప్రకాశ్, దినేశ్, అనసూయ పాల్గొన్నారు.

దండారీలకు చెక్కులు పంపిణీ

నార్నూర్, నవంబర్ 2 : మాన్కాపూర్ గ్రామంలో జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు పటేల్ శనివారం దండారీ నిర్వాహకులు మెస్రం రూప్‌దేవ్‌పటేల్, కోట్నాక్ నానాజీకి చెక్కులు అందజేశారు కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ నాగోరావ్, ఎస్ఆర్పీ జాదవ్ రాజేశ్వర్, రాయిసిడాం రూప్‌దేవ్, మెస్రం బాదిరావ్, రమేశ్, నాగోరావ్, భీంరావ్, సీతారాం పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో ఎంపిక పోటీలు

ఎదులాపురం, నవంబర్ 2: ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని క్రీడా ప్రాంగణంలో శనివారం అండర్-19 ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. ముఖ్యఅతిథులుగా గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల బాలుర ప్రిన్సిపాల్ అనిల్ కాంబ్లే, వైస్ ప్రిన్సిపాల్ గోవర్ధన్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 7న సికింద్రాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి, పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా మాజీ కార్యదర్శి మహేశ్, వ్యాయామ, ఉపాధ్యాయులు ప్రతాప్, అతుల్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్కౌట్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

ఎదులాపురం, నవంబర్ 2: జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గౌడ్స్ యూనిట్లు ఏర్పాటు చేయాలని డీఈవో ప్రణీత అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాటు చేసిన జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. స్కౌట్ అండ్ గైడ్స్ మూమెంట్లో పెద్ద ఎత్తున విద్యార్థుల నమోదును చేపట్టాలని పేర్కొన్నారు. కొత్త యూనిట్ల ఏర్పాటు కోసం ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల నివేదికను జిల్లా కార్యదర్శి ఎన్ స్వామి వివరించారు. అనంతరం ఈ నెల 7వ తేదీన నిర్వహించే ఫౌండేషన్ డే కార్యక్రమ నిర్వహణపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. వీటిని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులైన కలెక్టర్ రాజర్షి షాకు నివేదిక అందజేయనున్నట్లు ఉపాధ్యక్షులు రత్నాకర్ పేర్కొన్నారు. సమావేశంలో కోశాధికారి మోహన్ బాబు, ఉపాధ్యక్షురాలు ఉదయశ్రీ, జిల్లా కమిషనర్లు జయశీల, మహేశ్, శాస్త్రి సంయుక్త కార్యదర్శి లక్ష్మి, ట్రైనింగ్ కమిషనర్లు, గైడ్ కెప్టెన్లు పాల్గొన్నారు.

జిల్లాలో 30 పోలీస్ యాక్ట్

నిర్మల్ అర్బన్, నవంబర్ 2 : నిర్మల్ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా ఈ నెల 30వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. డీఎస్పీ, ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా జిల్లాలో పబ్లిక్ సమావేశాలు, మీటింగ్‌లు నిర్వహించరాదని ఎలాంటి మరణ ఆయుధాలు కలిగి ఉండవద్దని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సమాజాన్ని కాపాడుకుందాం

సోన్, నవంబర్ 2: నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ప్రచురించిన 'గంజాయి, కల్తీ కల్లును నిర్మూలిద్దాం- మన సమాజాన్ని కాపాడుకుందాం' అనే పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య,ఉపాధ్యాయులు లక్ష్మీప్రసాద్ రెడ్డి, సంతోష్, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే నుంచి మినహాయించాలి

బాసర, నవంబర్ 2 : సమగ్ర కుటుంబ సర్వే నుంచి విధులను మినహాయించాలని అంగన్‌వాడీ టీచర్లు శనివారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే తమకు పని ఒత్తిడి ఎక్కువైందని సర్వే విధుల నుంచి తమను మినహాయించాలని కోరారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

కుబీర్, నవంబర్ 2: మండలంలోని రంజిని గ్రామానికి చెందిన పుప్పాల హరిచరణ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.38,500 మంజూరయ్యాయి. శనివారం దేగాంలో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన నివాసంలో బాధితుడికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు , మాజీ ఎంపీటీసీ హన్మాండ్లు, ఏఎంసీ మాజీ చైర్మన్ సంతోష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

సారంగాపూర్, నవంబర్ 2 : మండలంలోని జామ్, యాకర్‌పెల్లి, సారంగాపూర్, కౌట్ల(బీ), జెవులి గ్రామాల్లో కౌట్ల(బీ) సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీదేవి, ఏవో వికార్‌అహ్మద్, మార్కెట్ సెక్రటరీ దుమడ నాయక్, డైరెక్టర్లు , నాయకులు పాల్గొన్నారు.

పెంబి, అక్టోబర్ 2: పెంబిలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో, మందపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిప్యూటీ తహసీల్దార్ లచ్చిరాం, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మ్యాక్ సొసైటీ సభ్యులు రాజేందర్ రెడ్డి, రవి, శంకర్, పూర్ణచందర్ గౌడ్ పాల్గొన్నారు.

కుంటాల/భైంసాటౌన్, నవంబర్, 2 : కుంటాల మండలం పెంచికల్‌పాడ్, విట్టాపూర్ గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో భైంసా మండలం దేగాం, వాలేగాం, ఎగ్గాం, వానల్‌పాడ్, పెండపల్లి గ్రామాల్లో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కేంద్రం నిర్వాహకులు గంగారెడ్డి, అశోక్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

ఖోఖో జోనల్ స్థాయి ఎంపిక పోటీలు

లక్ష్మణచాంద, నవంబర్ 2: లక్ష్మణచాందలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసి జోనల్ స్థాయి ఖోఖో ఎంపిక పోటీలను శనివారం తహసీల్దార్ జానకి, మండల విద్యాధికారి అశోక్‌వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధిక, ప్రధానోపాధ్యాయుడు రాజునాయక్, పీఈటీయూ జిల్లా జనరల్ సెక్రటరీ హరిప్రసాద్, మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

ఖానాపూర్ టౌన్, నవంబర్ 2: అక్రమంగా మొరం తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తహసీల్దార్ శివరాజ్ తెలిపారు. శనివారం తమకు అందిన సమాచారం మేరకు మొరం తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి అనుమతి పత్రాలు చూపించాలని అడగగా ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను పట్టుకుని తహసీల్ కార్యాలయానికి తరలించామని పేర్కొన్నారు.

ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలి

ఉట్నూర్, నవంబర్ 2: ఎమ్మెల్సీ ఓటరుగా ఈ నెల 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల యువత, ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో అయితే సంబంధిత తహసీల్ కార్యాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

స్లాట్‌బుకింగ్ చేసుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 2 : సదరం సర్టిఫికెట్ ఉండి పింఛన్ ఆగిపోయి ఉన్న సర్టిఫికెట్ రెన్యూవల్ కానివారు డీఆర్‌డీఏ కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకోవాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బావునే నగేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవకు వెళ్లకుండా నేరుగా డీఆర్‌డీఏ కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకునే అవకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డబ్బుల విషయంలో ఒకరిపై దాడి

ఎదులాపురం, నవంబర్ 2 : ఆదిలాబాద్‌లోని భాగ్యనగర్‌కు చెందిన గంగాధర్‌పై క్రాంతి నగర్‌కు చెందిన రవితేజ డబ్బులు విషయంలో దాడి చేశారు. ఈ మేరకు గంగాధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాశ్ తెలిపారు.

మండల పశువైద్యాధికారిగా సుదేశ్ వైద్యా

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 2: సిరికొండ మండల పశువైద్యాధికారిగా సుదేశ్ వైద్యా శనివా రం బాధ్యతలు స్వీకరించారు.ఇచ్చోడ పశువైద్యాధికారి గోవింద్ నాయక్ ఇక్కడ ఇన్‌చార్జిగా పని చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ Supervisors, Sales Exicutives, Team Leaders, Dealers for a Car & Bike Polish Company. Free Room & Cooking facility. Ph: 8019399008.
NT-339365-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బీసీ జాగృతి సేన మండలాధ్యక్షుడిగా రవి

ఉట్నూర్, నవంబర్ 2: తెలంగాణ బీసీ జాగృతి సేన మండలాధ్యక్షుడిగా కాల్వ రవిని నియమించగా ఆయనను శనివారం లక్కారం గ్రామంలో నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో గ్రామపెద్ద సీతాగౌంది ఆత్రం గంగాధర్, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, రఘు, గొల్లపెల్లి శ్రీనివాస్, రాజన్న, వెంకటేశ్ పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ఖానాపూర్ టౌన్, నవంబర్ 2: అక్రమంగా కలప తరలిస్తున్నారన్న సమాచారం అందడంతో ఖానాపూర్‌లోని కుమ్రం భీం చౌరస్తా వద్ద శనివారం అటవీశాఖ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా బియ్యం తరలించడంతో పట్టుకుని అటవీ శాఖ కార్యాలయానికి తరలించారు. బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను విచారణ చేయగా వాహనంలో 20 సంచులలో తరలిస్తున్న బియ్యం రేషన్ బియ్యమేనని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కార్తీక్ రెడ్డి తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లయ్ కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, నవంబర్ 2 : సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం అధికార ప్రతినిధి, సీఆర్పీఏ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల రవీందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి సంబంధించిన ఫొటోలను విడుదల చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోటీ చేస్తున్నానని ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రాజేశ్వర్, భానుప్రకాశ్, శంకర్, అశ్వక్ పాల్గొన్నారు.

డ్యాకుమెంట్ రైటర్లకు ఎలాంటి సంబంధం లేదు

ఎదులాపురం, నవంబర్ 2: ఆదిలాబాద్ పట్టణంలో రణదివ్వనగర్ నకిలీ ఎల్ఆర్ఎస్ పెట్టి రిజిస్ట్రేషన్ చేసిన విషయంలో డాక్యుమెంట్ రైటర్లకు ఎలాంటి సంబంధం లేదని, కొంత మంది ప్రైవేట్ వ్యక్తులు ద్వారా డాక్యుమెంట్ రూపొందించారని దస్తావేజు లేఖర్ల సంఘం అధ్యక్షుడు ఖదీర్ తెలిపారు. ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. వీరికి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు మద్దతు తెలిపారు.

న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్ 2 : న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని స్కూల్ ఎడ్యుకేషనల్ డైరెక్టర్ ఈవీ నర్సింహరెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం అమలుకు సంబంధించి విద్యాశాఖ డైరెక్టర్ సంబంధిత అధికారులలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. సమావేశంలో డీఈవో రవీందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దొంగతనం

ఎదులాపురం, నవంబర్ 2 : మావలలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. హెచ్ఎం విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం పాఠశాలకు చేరుకోగా పాఠశాలలో దొంగతనం అయినట్లు గుర్తించామని పేర్కొన్నారు. వెంటనే మావల పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. పాఠశాలలో 12 ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన వస్తువులు, బియ్యం చోరీకి గురైందన్నారు ఎస్సై విష్ణు వర్ధన్ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఏటీఎంలో చోరీకి యత్నం: నిందితుడి పట్టివేత

నిర్మల్ అర్బన్, నవంబర్ 2: నిర్మల్‌లోని డాక్టర్స్‌లైన్‌లో గల ఏటీఎంలో గుర్తు తెలియని వ్యక్తి దొంగతనానికి ప్రయత్నిస్తున్నాడని శనివారం వేకువ జామున డయల్ 100కు సమాచారం రావడంతో వెంటనే అప్రమత్తమైన పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ అక్కడికి చేరుకుని సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించారు. నిందితుని కోసం వెతుకగా బస్టాండ్ ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పట్టుకుని విచారించారు. సోన్ మండలం వెల్మల్-బొప్పారం గ్రామానికి చెందిన కుంచం గంగాధర్‌గా గుర్తించారు. డయల్ 100 కాల్‌కు తక్షణమే స్పందించి దొంగతనాన్ని చాకచక్యంగా పట్టుకున్న సీఐ ప్రవీణ్‌ను ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

సారంగాపూర్, నవంబర్ 2: జామ్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహారాష్ట్ర వాసి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాదేండ్ జిల్లా తాలారి గ్రామానికి చెందిన నందు (42) నాలుగు సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం జామ్ గ్రామంలోని దాబా హోటల్‌లో వంట మనిషిగా పని చేస్తున్నాడు. శనివారం జామ్ గ్రామం నుండి కాలినడకన ఎప్పటిలాగే దాబా హోటల్‌కు వస్తున్నాడు. జామ్ నుంచి నిర్మల్ వైపు వెళ్తుతున్న గుర్తుతెలియని ఆటో వెనుక నుండి వచ్చి నందును ఢీకొట్టింది. నందుకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స కోసం నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యం పోచంపాడ్ వద్ద మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

పట్టుబడ్డ నకిలీ మొక్కజొన్న విత్తనాలు

నర్సాపూర్ (జీ), నవంబర్ 2 : మండలంలోని అర్లి ఎక్స్ రోడ్డు వద్ద శనివారం 120 కేజీల నకిలీ మొక్కజొన్న విత్తనాలు పట్టుకున్నట్లు మండల వ్యవసాయాధికారి అంజిప్రసాద్ తెలిపారు. కుబీర్ మండలం చాత గ్రామానికి చెందిన మహేశ్ నకిలీ మొక్కజొన్న విత్తనాలు బైక్‌పై మూడు సంచులలో తీసుకొని వస్తుండగా గొడిసెరా గ్రామ రైతులు చంద్రకాంత్ శ్రీనివాస్ గమనించి విక్రయదారుడిని పట్టుకొని నిలదీశారు. ఎలాంటి బిల్లు గాని, రుసుము గాని లేదని గమనించి స్థానిక నర్సాపూర్ (జీ) పోలీసులకు, వ్యవసాయాధికారులకు సమాచారం అందించగా వెంటనే అక్కడికి చేరుకున్నారు. నకిలీ విత్తనాలు పోలీసు వారికి అప్పగించారు. నకిలీ విత్తనాలను విక్రయించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి విచారణ దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హన్మాండ్లు తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి పథకం గడువులోగా లక్ష్యాన్ని చేరుకోవాలి

ఎదులాపురం, నవంబర్ 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకం గడువులోగా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి పథకం అమలు తీరుపై శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లును చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో ఉన్న టార్గెట్‌ను నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీవో సాయన్న, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పద్మ భూషణ్ రాజ్, ఎల్‌డీఎం, సంబంధిత అధికారులు, డీఆర్పీ శివ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి న్యాయం చేయాలని ఆందోళన

తాంసి, నవంబర్ 2 : డీఎస్సీ-2024 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, కుచులాపూర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఎస్జీటీ నవీన్ యాదవ్‌కు న్యాయం చేయాలని బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట యాదవ సంఘం నాయకులతో కలిసి ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షాను కలిసి అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రజినీకాంత్ రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘువీర్ యాదవ్, హనుమాన్లు యాదవ్ పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్లు

కుంటాల, నవంబర్ 2: ఖానాపూర్‌కు చెందిన రమాదేవి స్థానిక ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న కూతురు వద్దకు శనివారం వచ్చారు. తిరుగు ప్రయాణంలో బస్సు ఎక్కే హడావుడిలో కుంటాల బస్టాండ్‌లో వ్యాలెట్ మరిచిపోయారు. గమనించిన ఆటో డ్రైవర్లు జగన్, దశరథ్, రవి, రాజులు పర్సును గమనించగా అందులో రూ. 9000 నగదు, పలు పత్రాలు ఉండగా వెంటనే సదరు మహిళకు సమాచారం ఇచ్చి వాలెట్‌ను ఆమెకు అప్పగించారు. నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్లను పలువురు అభినందించారు.

డీఎంహెచ్‌వోగా రాథోడ్ నరేందర్

ఎదులాపురం, నవంబర్ 2 : ఆదిలాబాద్ నూతన డీఎంహెచ్‌వోగా డాక్టర్ రాథోడ్ నరేందర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కుష్టు నివారణాధికారి గజానన్, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్‌రావ్, రమేశ్, సూపరింటెండెంట్ గోపి, సీసీ కిరణ్‌తో పాటు పలువురు ఉద్యోగులు కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు ఉద్యోగులు సహకారం అందించాలని డీఎంహెచ్‌వో పేర్కొన్నారు.

వైద్య విద్యార్థికి రూ.1.85లక్షల ఆర్థిక సాయం

నిర్మల్ అర్బన్, నవంబర్ 2 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌కు చెందిన పూసం అశోక్‌కు హైదరాబాద్‌లో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన అశోక్‌కు హాస్టల్ ఫీజు చెల్లించేందుకు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ డిప్యూటి స్పీకర్ కుమారుడు అయిండ్ల చంద్రమోహన్‌రెడ్డి సంవత్సరం హాస్టల్ ఫీజు రూ.1,65,000, బుక్స్ కోసం మరో రూ.20 వేలు మొత్తం 1,85,000 చెక్కును శనివారం అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. చదువు పూర్తయ్యే వరకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వైద్య విద్యకు ఆర్థిక సాయం చేసిన చంద్రమోహన్‌ను అశోక్ కుటుంబ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ అధ్యక్షుడు అయిండ్ల భీంరెడ్డి, మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, భీంరెడ్డి పాల్గొన్నారు.

బావిలో పడి బాలుడు మృతి

ఇంద్రవెల్లి, నవంబర్ 2 : ఇంద్రవెల్లి మండలంలో శనివారం విషాద ఘటన చోటు చోసుకుంది. లాల్‌షావ్ అనే పదకొండు ఏళ్ల బాలుడు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఎస్ఐ సునీల్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. దస్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అనంతపూర్ గ్రామానికి చెందిన తొడసం నాగోరావ్, ఇస్రుబాయి దంపతుల కుమారుడు లాల్‌షావ్(11) శుక్రవారం సాయంత్రం వ్యవసాయ చేనులో ఉన్న ఎడ్లను తీసుకువచ్చేందుకు వెళ్లాడు. రాత్రి అయిన తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబీకులు చుట్టుపక్కల వ్యవసాయ చేన్లతో పాటు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో వెతికిన ఆచూకీ లభించలేదు. శనివారం ఉదయం గ్రామ సమీపంలోని ఓ చేనులో గల బావిలో మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి ఎస్ఐ సునీల్ చేరుకొని బావిలో ఉన్న బాలుడి మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి బాలుడు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తన కుమారుడికి ఈత వస్తుందని, మృతిపై అనుమానం ఉందని తండ్రి నాగోరావ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాదాస్పదంగా శిశు మృతి

ఎదులాపురం, నవంబర్ 2: శిశు మృతి చెందిన ఘటన వివాదాస్పదంగా మారింది. వైద్యుల నిర్లక్ష్యంతో శిశు మృతి చెందిందని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ శనివారం రాత్రి రిమ్స్ ఎమర్జెన్సీ ఎదుట ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ రూరల్ మండలం అర్లి(బీ)కి చెందిన సునీత(36) కాన్పు కోసం అక్టోబర్ 30న రిమ్స్‌లో చేరింది. ఆమెకు శుక్రవారం ఉదయం సిజేరియన్ చేసి కాన్పు చేశారు. జన్మించిన ఆడ శిశు బరువు తక్కువగా ఉందని ఎస్ఎన్సీయూ వార్డులోకి తరలించారు. నివారం ఉదయం ఆ శిశు ఆరోగ్యం క్షీణించిందని నిలోఫర్‌కు రెఫర్ చేస్తూ వైద్యులు రెఫరల్ కార్డు ఇచ్చారు. కుటుంబ సభ్యులు శిశువును అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. శిశును వారు కామారెడ్డి దవాఖానలో చూయించగా అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు. శిశు తలపై గాటు ఉందని ఆ విషయం రిమ్స్ వైద్యులు తమకు తెలపలేదని, ఆరోగ్యం క్షీణిస్తే ముందస్తుగా రెఫర్ చేసినా శిశు బతికేదంటూ వారు రిమ్స్ వద్ద నిరసన చేపట్టారు. దీంతో టూ టౌన్, రూరల్, ట్రాఫిక్ సీఐలు సిబ్బందితో పోలీసులు అక్కడ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను వివరణ కోరగా శిశు తల్లిదండ్రులకు వీడీఆర్ఎల్ పాజిటివ్ ఉందని, వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించలేదన్నారు. సిజేరియన్ చేసిన వైద్యులు, ఎస్ఎన్సీయూ చికిత్స అందించిన వైద్యులు కుటుంబ సభ్యులకు వివరణ ఇచ్చారు.